14-02-2025
శుక్రవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 151 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి



# భవిష్యత్తు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దే

- మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు
- మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి
- మైక్రోసాఫ్ట్ నూతన భవనం ప్రారంభం
- 15 వేల కోట్లతో అభివృద్ధి.. ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 13:**

భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని అన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని తెలిపారు. హైదరాబాద్ లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించడం మనందరికీ గర్వకారణమన్నారు. హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయిగా వర్ణించారు. మైక్రోసాఫ్ట్‌హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందన్నారు ముఖ్యమంత్రి. మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుందన్నారు. మీరు హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేశారని తెలిపారు. మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని వివరించారు. మైక్రోసాఫ్ట్ నూతన భవనం ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు.యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పడానికి తాను సంతోషిస్తున్నట్లు తెలిపారు సీఎం. మైక్రోసాఫ్ట్ తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు ఏఐ ఫౌండేషన్ అకాడమీతో కూడిన ADVANTA(I) GE TELANGANA ను ప్రారంభించడంలో భాగస్వాములుగా ఉన్నామని గుర్తు చేశారు.ఈ భాగస్వామ్యంతో తెలంగాణలో మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెట్టడంతో పాటు గవర్నెన్స్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించనున్నాయని తెలిపారు. ఈ పెట్టుబడి మా స్టార్టప్ ఎకోసిస్టమ్ బలోపేతం చేయడంతోపాటు మెంటార్షిప్, ఏఐ టూల్స్, గ్లోబల్ నెట్వర్క్ యాక్సెస్ ను ఇస్తుందన్నారు. మా ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు చేస్తున్నందుకు గర్వంగా ఉందని చెప్పుకొచ్చారు. ఈ కేంద్రం ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుందన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ లీడర్ షిప్ టీమ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరణల పట్ల మీ నిబద్ధత మా తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్ తో ఎంవోయూ కుదుర్చుకుంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ లో తమ క్యాంపస్ ను విస్తరించింది. గచ్చిబౌలిలో 1.1 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో అధునాతన ప్రమాణాలతో కొత్త భవనం నిర్మించింది. అందులో 2,500 మంది ఉద్యోగులకు సరిపడే సదుపాయాలున్నాయి. ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ మరో కీలక నిర్ణయం ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యంతో రాష్ట్రంలోని 1.2 లక్షల మందికి పైగా అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ శిక్షణను అందించేందుకు మూడు కొత్త ప్రోగ్రాంలను ప్రకటించింది. వీటిద్వారా దాదాపు 50 వేల మందికి విద్యార్థులకు ప్రయోజనం

...మిగతాది 2 లో

# భారతీయులకు గుడ్‌న్యూస్

- యూఎస్ మార్చి 2025 వీసా బులెటిన్ విడుదల..



యూఎస్ మార్చి 2025 వీసా బులెటిన్‌ను విడుదల చేసింది. భారతదేశానికి ఉపాధి ఆధారిత వీసాల కోసం Final Action Datesను ప్రధాన వర్గాలకు పొడిగించారు. అమెరికాలో శాశ్వతంగా ఉండాలనుకునే వారికి ఈ బులెటిన్ చాలా ముఖ్యమైనది. యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ మార్చి 2025 కోసం వీసా బులెటిన్‌ను విడుదల చేసింది. ఇందులో ఉపాధి ఆధారిత గ్రీన్ కార్డ్ కోసం ఫైనల్ యాక్షన్ డేట్స్‌లో మార్పు కనిపించింది. ఈ బులెటిన్ మార్చి నెలకు వలసదారుల సంఖ్యలపై సమాచారాన్ని అందిస్తుంది, ఇందులో దరఖాస్తులను దాఖలు చేయడానికి తేదీలు ఉన్నాయి. దరఖాస్తుదారులు అవసరమైన డాక్యుమెంటేషన్‌ను ఎప్పుడు సమర్పించాలో సూచిస్తుంది. అమెరికాలో పనిచేస్తున్న భారతీయ కార్మికులకు శాశ్వత నివాసం కూడా ఇస్తారు. దీని కోసం వారికి గ్రీన్ కార్డ్ లభిస్తుంది. ఉపాధి ఆధారిత గ్రీన్ కార్డుల కొన్ని వర్గాలకు ఫైనల్

...మిగతాది 2 లో

# మరోసారి కులగణన..

## స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా



**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 13:**

మరోసారి కులగణన జరగనున్న కారణంగా స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడే అవకాశం ఉంది. కులగణన సర్వే మళ్లీ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంతో స్థానిక ఎన్నికలు ఆలస్యం కానున్నాయి. స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని డిప్యూటీ సిఎం భట్టి స్పష్టం చేశారు. బిసి రిజర్వేషన్ల పెంపునకు మార్చిలో కేబినెట్ ఆమోదం పొందిన అనంతరం అసెంబ్లీలో బిల్లు పెట్టి చట్టం చేయాల్సి ఉంటుంది. మార్చిలో జరిగే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా బిసి బిల్లు పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అయితే అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందినంత మాత్రాన రిజర్వేషన్లకు చట్టభద్దత లభించదు. అందుకు పార్లమెంట్‌లో కూడా రాష్ట్ర శాసనసభ చేసిన చట్టం

...మిగతాది 2 లో

# ఏపీ అభివృద్ధికి తైవాన్ సహకారం




- తైవాన్ అధికారుల బృందంతో భేటీ అయిన మంత్రి నారా లోకేష్.
- ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ రంగాల అభివృద్ధి పై తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ జనరల్ రిచర్డ్ చెన్ తో నారా లోకేష్ చర్చలు.
- ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ రంగాల అభివృద్ధి కి తైవాన్ సహకారం కోరిన నారా లోకేష్
- ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ రంగాల అభివృద్ధితో లక్షలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు.




# భూతల్లిని చెరబడుతున్న రాక్షసులు..! కలెక్టర్ గారు..! ఏందీ పని..!?

- ధనార్జనే ధ్యేయం.. చెరువు అయితే ఏంది? బఫర్ జోన్ ఉంటే ఏంది?
- పట్టపగలే.. భూ బకాసురుల బాగోతం....
- మత్తులో నాగారం కమిషనర్..!?
- ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు చేసిన ఏం లాభం..?
- దోచుకున్నోడికి దోచుకున్నంత...!?

# బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం



ఈనెల 19 వ తేదీన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రకార్యవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ అధినేత కె.చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు ను ఆదేశించారు. అధినేత ఆదేశాలమేరకు...ఈనెల 19 వ తేదీన మధ్యాహ్నం 1 గంటనుండి హైద్రాబాద్ లోని పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ లో పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరగనున్నది. అధినేత కేసీఆర్ గారి అధ్యక్షతన పార్టీ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు,

...మిగతాది 2 లో

# ఘనంగా రౌతు మనోహర్ వర్ధంతి

- మాలవేసి నివాళులు అర్పించిన సిపిఎం నేతలు
- రౌతు మనోహర్ ఆశయ సాధన కోసం ఉద్యమించాలి
- వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు పరీక్ష పాడ్స్, కాంపాక్స్ ల పంపిణీ

జయభేరి, పరకాల, ఫిబ్రవరి 13:




ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన మనోహర్ జీవితం నేటికీ ఆదర్శం అని, ఆయన ఆశాయ స్ఫూర్తి కోసం ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. పరకాలలోని సిపిఎం నేత రౌతు మనోహర్ నాలుగో వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటం, స్థూపానికి ఆయన సతీమణి, కుమారులు, రౌతు శ్రీరామ్, రమేష్, అజయ్, సిపిఎం జిల్లా కార్యదర్శి జీ.ప్రభాకర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు.

పరకాల ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించి కార్మికులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పాటుపడడంలో మనోహర్ కృషి ఎనలేనిదని, ఎక్కడ సమస్య ఉంటే అక్కడ స్పందించే గుణం అయనదని, పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేసి సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన మనోహర్ ఆశయ స్ఫూర్తితో నేటి యువత పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. జీవనంలో ఆదర్శం మరణంలో ఆదర్శంగా నిలిచిన మనోహర్ లాంటి గొప్ప వ్యక్తి మన మధ్యలో లేకున్నా ఆయన కోరుకున్న నవ సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

రాజకీయాలు వ్యాపారమైన నేటి రోజుల్లో నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం ఎర్రజెండా కోసం పాటుపడిన రౌతు మనోహర్ జీవితం నేటి యువతకు ఆదర్శం అని ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడమే మనోహర్ కు నిజమైన నివాళి అని ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

రైతు మనోహర్ వర్ధంతి సందర్భంగా పరకాల ప్రభుత్వ పాఠశాలలో క్రీడోత్సవాలు నిర్వహించి వారికి బహుమతులు అందజేయడంతో పాటు విద్యార్థులకు, పరీక్ష ప్యాడ్లు, కంపాక్స్ లు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి, డి తిరుపతి, సీనియర్ జర్నలిస్ట్ లు దామెర రాజేందర్, కోగిల చంద్రమౌళి, మాజీ మార్కెట్ డైరెక్టర్ నక్క చిరంజీవి, హనుమకొండ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కొంగర జగన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్, పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ పట్టణ కార్యదర్శి సాయి తేజ ప్రజా సంఘాల నాయకులు బి,సంపత్,ఆదం,కృష్ణంరాజు, సర్వేశం తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 13 :

తిగుల్ గ్రామానికి చెందిన గౌలికార్ నర్సింగరావు (50) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ వారం రోజుల క్రితం మృతి చెందారు. ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని పరామర్శించి మృతుడి కుటుంబానికి కెబి ఫౌండేషన్ చైర్మన్ కామల్ల భూమయ్య మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డితో కలిసి రూ 4000/ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నాగేల్లి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఉప్పల అశోక్, మాజీ వార్డు సభ్యుల ఆంజనేయులు, కనకయ్య, మహేష్ లు పాల్గొన్నారు


## వర్గల్ మండల కేంద్రాన్ని సందర్శించిన ఎస్ఐ కరుణాకర్ రెడ్డి

జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 13 :

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని సూచించారు. ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం అని తెలిపారు.సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ ప్లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు.గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే, ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్





జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 13 :

గజ్వేల్ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్, రాష్ట్ర కౌన్సిలర్ రాజులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లుల పై ఎటివో గజ్వేల్ కార్యాలయాన్ని మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తాళ్ల నాగరాజు, గోక విద్యాసాగర్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పెండింగులో ఉన్న మెడికల్, జిపిఎఫ్ లోన్స్, పార్ట్ ఫైనల్స్, ఫైనల్ పేమెంట్, సరెండర్,ఇతర బకాయిలువెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష రూపాయలుపై బడిన బిల్లులు విడుదల చేయకపోవడం, వలన ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, వెంటనే ఆయా బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘం డైరీని ఎటివో, ఎస్టివోకు అందజేశారు.

## ఆరోగ్య సిబ్బంది అంకితభావంతో పనిచేయ్యాలి

- పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పర్యవేక్షించిన జిల్లా వైద్యాధికారి



జయభేరి, పరవాడ:

పరవాడ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య అధికారి డాక్టర్ రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు వైద్య సేవలు ఎలా అందుతున్నాయని రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సేవలు అందించడానికి ఆరోగ్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని ఆసుపత్రిలోనే సాధారణ ప్రసావాలు జరిగే విధంగా చూడాలని ఆసుపత్రిలో అన్ని ప్రసవ సేవలు అందుబాటులో ఉన్నాయని ఏ.ఎన్.ఎం లు, ఎమ్.ఎల్.ఎచ్ పి లు ఆశా కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలను ప్రోత్సహించి పి.హెచ్.సి, కిపంపించాలని ఆయన తెలియజేశారు. అనంతరం ఓ.పి గదిని,ఫార్మసీ గదిని, రక్త పరీక్షలు చేసే గదిని పర్యవేక్షణ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్.హారిక డాక్టర్. జయశ్రీ కరిష్మా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాయిరాం, యు.డి.సి.ఆనంద్ కుమార్, స్టాఫ్ నర్స్ రాజేశ్వరి, ల్యాబ్ టెక్నీషియన్ ఎమ్. అన్నపూర్ణేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తిపై చెప్పులు విసిరిన నిందితుడు

- చితకబాదిన న్యాయవాదులు

జయభేరి, రంగారెడ్డి:

రంగారెడ్డి జిల్లా తొమ్మిదవ అదనపు న్యాయమూర్తి పై చెప్పు విసిరిన ఖరం సింగ్ అనే వ్యక్తి నీ కోర్టు ఆవరణలోనే న్యాయవాదులు చితకబాదారు. జగదిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆర్మ్స్ ఆక్ట్ కేసులో శిక్ష పడటం తో న్యాయమూర్తిపై కోపం పెంచుకుని ఖర0 సింగ్ కోర్టు హాల్ లోని దాడికి దిగాడు. న్యాయమూర్తి పై దాడికి దిగటం తో పోలీసులు నిందితున్ని అక్కడ నుండి తీసుకుని వెళ్లి ప్రయత్నం చేయటం తో న్యాయవాదులు అడ్డుకుని ఆందోళన చేశారు. పోలీస్ లకి వ్యతిరేకంగా నినాదాలు చేసారు.



## ఏపీ అభివృద్ధికి తైవాన్ సహకారం

జయభేరి, అమరావతి:

ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ రంగాల అభివృద్ధి కి తైవాన్ సహకారం కోరారు విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్. ఉండవల్లి నివాసంలో తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ జనరల్ రిచర్డ్ చెన్ తో నారా లోకేష్ చర్చలు జరిపారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ తయారీ రంగాల్లో తైవాన్ అగ్రగామి గా ఉంది. సమావేశంలో ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ రంగాల అభివృద్ధి కి తైవాన్ తీసుకొచ్చిన పాలసీలు, తీసుకున్న చర్యల గురించి నారా లోకేష్ తైవాన్ ప్రతినిధుల బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ రంగాల అభివృద్ధికి తీసుకొచ్చిన పాలసీలు, అనుమతుల దగ్గర నుండి ఉత్పత్తి ప్రారంభం వరకూ ప్రభుత్వం నుండి అందిస్తున్న సహకారం గురించి నారా లోకేష్ వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ పద్దతిలో కంపెనీల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి పలు ఉదాహరణలతో వివరించారు. 2014 19 వరకూ తిరుపతి లో ఎలక్ట్రానిక్స్ క్లస్టర్స్ ఏర్పాటు చేసి కల్పించిన మౌలిక సదుపాయాలు, అక్కడ ఏర్పాటైన అనేక కంపెనీలు తద్వారా వేలాదిగా యువతకు లభించిన ఉద్యోగ అవకాశాల గురించి తైవాన్ బృందం దృష్టికి తీసుకెళ్లారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ రంగాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి లక్షలాది యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి. అందుకే దీనిని ప్రాధాన్యత రంగాలుగా గుర్తించి పనిచేస్తున్నాం అని లోకేష్ అన్నారు. తైవాన్ లో ఉన్న అనేక కంపెనీలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించాలి అనే ప్రణాళికలతో ఉన్నాయి. ఆ కంపెనీలు ఆంధ్రప్రదేశ్ కు వచ్చేందుకు సహకారం అందించాలని లోకేష్ కోరారు. ఆయా కంపెనీలు సులభంగా కార్యకలాపాలు ప్రారంభించే విధంగా పూర్తి సహకారం అందిస్తామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ ప్రత్యేక పార్కులు ఏర్పాటుకు సహకరించాలని లోకేష్ కోరారు. ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ రంగాల అభివృద్ధి కి పూర్తి సహకారం అందిస్తామని తైవాన్ బృందం అన్నారు.

## బావిలో పడి వ్యక్తి మృతి




జయభేరి, చాగలమర్రి:

చాగలమర్రి లోని కూలూరు రస్తాలో ఉన్న వ్యవసాయ బావిలో పడి బాలు అలియాస్ అబ్దుల్లా (34) అనే వ్యక్తి మరణించాడు. అబ్దుల్లా స్థానిక విద్యుత్ కేంద్రంలో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. గత కొద్ది రోజులుగా భార్య తనతో గొడవ పడి పుట్టింటికి వెళ్లి కాపురానికి తిరిగి రాలేదని మనస్థాపానికి గురైనాడు. బుధవారం మధ్యాహ్నం మోటార్ సైకిల్ లో కూలూరు రస్తా లోని వ్యవసాయ బావి వద్దకు వెళ్లి మద్యాన్ని సేవించి జీవితంపై విరక్తి చెంది బావిలో దూకి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న చాగలమరి ఏ ఎస్ ఐ నబీరసుల్ తన సిబ్బందితో బావి వద్దకు చేరుకొని బావిలో పడ్డ అబ్దుల్లాను బయటకు తీయడం జరిగింది. బావిలో పడి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కుటుంబీకులు సంఘటన స్థలానికి చేరుకొని బోరు న విలపించారు.

# ఉద్యమ ఆకాంక్షలు నెరవేరేది ఎప్పుడో...

- దశాబ్దాల ఉద్యమ కారుల ఆకాంక్ష నెరవేరేనా..?
- ప్రభుత్వాలు మారిన ఉద్యమ ఆకాంక్షలు నెరవేరడం లేదు
- ఉద్యమ ఆకాంక్షలు ప్రశ్నగానే మిగిలిపోతుందా....?

జయభేరి, హైదరాబాద్ :





కొండకింది సురేందర్ రెడ్డి
సీనియర్ జర్నలిస్ట్,
ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్
9951 754 537

ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ తో మొదలైన 1969 ఉద్యమం 2014 జూన్ 2న ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ ఆకాంక్షను నెరవేర్చపోవడానికి కారణం ఏమిటి...? రాజకీయ నాయకుల అలసత్వమా... ఓడ ఎక్కినంక ఓడ మల్లన్న ఓడ దిగినంక బోడ మల్లన్న చందమా.... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ ప్రాంతంలో ఆంధ్ర అధికారుల పెత్తనం, పెట్టుబడిదారుల గుత్తాధిపత్యం మీద పోరాటం చేసి ప్రత్యేక తెలంగాణ సాధించిన ఉద్యమకారులకి అసలైన గౌరవం ఎప్పటికీ దక్కుతుంది అనేది ప్రశ్నగానే మిగిలింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి ఉద్యమకారుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించి తన కష్టం ఫలితంగానే రాష్ట్రం సాధించాను చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని నేనే సాధించానని ప్రగల్బాలు పలికి నేను చెప్పిందే శాసనం నా మాటే అందరు వినాలి అనే ఒంటెద్దు పోకడతో ఉద్యమకారుల ఆకాంక్షలు తుంగలో తొక్కారు. పది సంవత్సరాల పాలనలో ఉద్యమకారుల ఆత్మగౌరవం తన గోడును వినపడకుండా ఎక్కడికి అక్కడ పోలీసు చర్యలతో ప్రతిఘటించి ఉద్యమకారులు అనే పదాన్ని వినపడకుండా చేసిన కేసీఆర్ కు 2023 ఎన్నికల్లో ప్రజలు ఉద్యమకారులు తగిన బుద్ధి చెప్పారు.

కాంగ్రెస్ పార్టీ 2023 జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా ఉద్యమకాలను గుర్తించి 250 గజాల ఇంటి స్థలాన్ని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చేర్చడం ఉద్యమకారులకు కాస్తంత ఊరట అనిపించిందని చెప్పాలి.... అయినప్పటికీ ప్రభుత్వం ఏర్పడి 13 మాసాలు గడుస్తున్న ఇంతవరకు మాట వరస కూడా ఉద్యమకారుల ఆకాంక్షలు గురించి ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. ఇప్పటికీ ఉద్యమకారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద నమ్మకంతో చేస్తారని ఒక ఇంత ఆశతో ఎదురుచూస్తున్నారు ఉద్యమ ఆకాంక్ష నెరవేర్చాలని త్వరలోనే ఉద్యమకారులకు 250 గజాల స్థలాన్ని ఉద్యమకారులకు తగిన గుర్తింపు కార్డులు అందజేస్తారని ఆశిద్దాం.

# ఎన్ ఎం ఎస్ క్యూబిక్ మీటర్ కొలతలు రద్దు చేయాలి

జయభేరి, కొండ మల్లేపల్లి :



కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎన్ ఎం ఎస్, క్యూబిక్ మీటర్ కొలతలు తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాల పల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొండ మల్లేపల్లి మండలం చిన్న అడిచర్లపల్లి గ్రామంలో ఉపాధి కూలీల పని ప్రదేశంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమంలో ఆనంద్ మాట్లాడుతూ ఎన్ ఎం.ఎం.ఎస్(నేషనల్ మానిటరింగ్ సిస్టం) ద్వారా పని ప్రదేశంలో కూలీల ఫోటోలు స్మార్ట్ ఫోన్స్ ద్వారా మేట్ మస్టర్ అప్లోడ్ చేస్తేనే వేతనాలు బ్యాక్ అకౌంట్లో వస్తాయి ఇది చట్ట వ్యతిరేకమైన చర్యని వారు అన్నారు గ్రామ ప్రాంతంలో సిగ్నల్ రాక డేటా సరిగా రాకపోవడం వల్ల ఆ రోజు వేతనాలు రాని పరిస్థితి ఉన్నది గ్రామీణ ఉపాధి కూలీలను గిరిజన ఇతర పేదలను పనికి దూరం చేసెడమే అవుతుందని పనిచేయగలిగిన ప్రతి ఒక్కరికి పని చూపాలని చట్టం ఇచ్చిన మౌలిక అంశాన్ని అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు పనిచేసే వాచర్లకు 300 రోజుల పని కల్పించాలని రెగ్యులర్గా వాచర్లకు పని కల్పించాలని రోజుకూలి ఉపాధి కూలీలకు 600 రూపాయలు ఇవ్వాలని క్యూబిక్ మీటర్ విధానం ఎన్.ఎం.ఎం.ఎస్ రద్దు చేయాలని సీనియర్ మెట్లను తీసుకోవాలి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కావలి కృష్ణయ్య కూలీలు సైదమ్మ కడారి నారయ్య కే లక్ష్మమ్మ ఊరే ఈదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి వేళలో ఎర్రమట్టి తరలింపు

- గుట్టు చప్పుడు కాకుండా నడుస్తున్న రాత్రి వ్యాపారం

జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 13 :



రాత్రి వెళ్లలో అసైన్డ్ భూమి నుండి ఎర్రమట్టిని అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు మట్టి వ్యాపారులు. వివరాలోకెళ్తే వర్గల్ మండలం తుంకి ఖాల్సా గ్రామంలో ప్రభుత్వ అసైడ్ భూమి సర్వే నంబర్ 678 లో రాత్రి పూట అదే గ్రామానికి చెందిన వ్యక్తి ఎర్రమట్టి ని అమ్ముకుంటు సొమ్ము చేసుకుంటునదని గ్రామస్తులు తెలిపారు. వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ ఎర్రమాట్టిని అమ్ముకుంటున్నరని వెంటనే మండల రెవెన్యూ అధికారులు పట్టించుకోని ఎర్రమట్టి తరలింపుకు అడ్డకట్ట వేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# కళ్ళు మండుతున్నాయి...! ఊపిరి ఆడడం లేదు...!

- వాయు కాలుష్యం తో విషం చిమ్ముతున్న సింగరేణి, బి టి పి ఎస్...
- సింగరేణి అధికారులు ఏసీ కార్లలో తిరుగుతారు కొంచెం ప్రజల బాధలు పట్టించుకోర...?

**జయభేరి, భద్రాద్రి కొత్తగూడెం:**



సింగరేణి ఉపరితల గనుల బొగ్గుచూర, బి టి పి ఎస్ బూడిద వలన మణుగూరు మండలంలో గాలి విపరీతంగా కాలుష్యమైంది వాతావరణంలో కాలుష్యం విస్తృతంగా ఆవరించింది విపరీతమైన కాలుష్యం వలన వృద్ధులకు పిల్లలకు అనారోగ్యంతో బాధపడుతున్నారు వారికి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది వాతావరణ కాలుష్యం విపరీతంగా పెరిగింది తీవ్ర కాలుష్యం కారణంగా కళ్ళు మండుతున్నాయి విపరీతంగా పొగ కారణంగా ప్రజలకు ఊపిరావడం లేదు. మణుగూరు ఉపరితల గనుల నుండి భద్రాద్రి పవర్ ప్లాంట్ రోజుకు 16,000 టన్నుల బొగ్గును సరఫరా చేస్తున్నారు. మల్లె పెల్లి ఓసి నుండి బిటి పి ఎస్ రహదారులు వెంబడి నిత్యం 261 బొగ్గు లారీలు విపరీతమైన వేగంతో బిటి పి ఎస్ వారికి లారీలు నడుపుతూ దుమ్ము ధూళితో వెనక వచ్చే వాహనదారులకు కనపడక యాక్సిడెంట్లు అవుతున్నాయి.

బొగ్గుచూర దుమ్ము గాలిలో కలుస్తుంది ప్రధాన రహదారి ఇరువైపు ల ఉన్న పచ్చని చెట్లు నల్లగా మారిపోయాయి పచ్చదనం లేక పకృతి విలవిల ఆడుతుంది సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 10:00 వరకు విపరీతమైన దుమ్ము బోగ్గుచూర గాలిలో కలుస్తుంది వాతావరణం లో కలవడం వలన సాయంత్రం వేళలో ఆ రహదారిపై ప్రయాణించాలంటే ప్రయాణికులకు ఆయా ప్రాంతాల ప్రజలకు ఊపిరాడకుండా అవుతుంది దట్టంగా గాలిలో ఉన్న కాలుష్యం కారణంగా ఎదుటి గా వచ్చే వాహనం కూడా కనిపించడం లేదు దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రధానంగా గాంధీనగర్ కాళీమాత ఏరియా భగత్ సింగ్ నగర్ శేషగిరి నగర్ రాజుపేట బాపన కుంట తదితర ప్రాంతాల లో ప్రజలు దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారు భద్రాద్రి పవర్ ప్లాంట్ ప్రభావిత గ్రామాలైన చినరావి గూడెం సీతారాంపురం దమ్మక్కపేట సాంబాయిగూడెం గ్రామాలలో విపరీతమైన బూడిద గ్రామాలలో ఆవరిస్తుంది. పెరట్లో పెంచుకునే మొక్కల నుండి వాకిళ్ళలో విపరీతమైన బూడిద వర్షం కురుస్తుంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు సింగరేణి ఉపరితల గనులు భద్రాద్రి పవర్ ప్లాంట్ కారణంగా మణుగూరు మున్సిపాలిటీ,మండలంలోని ప్రజలు తీవ్ర కాలుష్య ప్రభావానికి గురవుతున్నారు ఓబి బొగ్గు బ్లాస్టింగ్ సందర్భంగా సరేనా నిబంధనలు పాటించకపోవడంతో విపరీతమైన దుమ్ము బొగ్గు చూర వాతావరణలో కలుస్తుంది ఓసి టు లో కోల్ క్రషర్ మిషన్ లో వాటర్ ఉపయోగించినీ కారణంగా విపరీతమైన బొగ్గుచూర గాలలో కలుస్తుంది. దీని కారణంగా పగిడేరు పంచాయతీలోని శాంతినగర్ గొల్ల కొత్తూరు గ్రామాలు లో గాలి కాలుష్యమై అనారోగ్య పాలవుతున్నారు ఆక్సిజన్ తగ్గి కార్బన్డయాక్సైడ్ అధికం అవుతుందని పర్యావరణ శాస్త్రవేత్తలు ప్రేమికులు ఆరోపిస్తున్నారు. ఇలానే కొనసాగితే మణుగూరు ఏరియాలో తీవ్ర గాలి కాలుష్యం ఏర్పడే అవకాశం ఉందని వెంటనే భద్రాద్రి పవర్ ప్లాంట్ యాజమాన్యం సింగరేణి యాజమాన్యం కాలుష్య నివారణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు లేనిచో ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రజలు ప్రజా సంఘాలు పేర్కొన్నారు.



## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

- 27వ సారి రక్తదానం చేసిన యర్రమూరి మస్తాన్ వలి యాదవ్

**జయభేరి, గిద్దలూరు :**

పట్టణానికి చెందిన యర్రమూరి మస్తాన్ వలి అనే యువకుడు అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 27 సార్లు రక్తదానం చేసి రికార్డు సృష్టించాడు.గిద్దలూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కడుపులో గడ్డ ఉండటంవల్ల ఆపరేషన్ కొరకు ఓ మహిళకు అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో యర్రమూరిమస్తాన్ వలి రక్తదానం చేసి ఆదుకున్నారు.ఇప్పటి వరకూ అయిన 27 సార్లు రక్తదానం, పలుసార్లు రక్తకణాలు ఇచ్చానని మునుముందు కూడా రక్త దానం చేస్తానని మస్తాన్ వలి చెప్పాడు.యువకులు అందరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆపదలో ఉన్నవారిని రక్తమిచ్చి ప్రాణాలను కాపాడాలని యర్రమూరి మస్తాన్ విజ్ఞప్తి చేశారు.

## జల్లెల యాదయ్య పెళ్లిరోజు శుభాకాంక్షలు

- చిత్రియాల శ్రీమంతులు జాలే నరసింహారెడ్డి పిఏసిఎస్ చైర్మన్



**జయభేరి, చందంపేట :**

జల్లెల యాదయ్య ను ఆశీర్వదించిన పీసీసీ సభ్యులు, పిఏసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి. చందంపేట మండలంలోని చందంపేట గ్రామానికీ చెందిన జల్లెల యాదయ్య పెళ్లిరోజు సంధర్భంగా వారికి స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేసినారు.

## షేక్ మహబూబ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే



**కొండమల్లేపల్లి :**

కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన జనం సాక్షి విలేకర్ షేక్ ఖాజా మొహిద్దిన్ తండ్రి షేక్ మహబూబ్ మరణించిన విషయం తెలుసుకొని నేడు గుమ్మడవెల్లి గ్రామంలోని వారి స్వగృహంలో షేక్ మహబూబ్ భౌతిక కాయాన్ని నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ శిరాజ్ ఖాన్, PACS చైర్మన్ డాక్టర్ వెణుధర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు, నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ మెయిన్ రోడ్డులో మంచినీరు సరఫరా రిజర్వాయర్ మెయిన్ పైప్ లైన్ లీకేజీ కావడంతో వెంటనే అధికారులతో కలిసి సందర్శించి దగ్గరుండి మరమ్మత్తు పనులను చేపట్టిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ చీఫ్ జనరల్ మేనేజర్ నాగేందర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ సతీష్, ఏఈ వేణుగోపాల్ నాయకులు పి.ప్రభాకర్ రెడ్డి, దండెం నరేందర్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

**జయభేరి, ఉప్పల్**

## విశాఖలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

- కాలేజీ వద్ద ఉద్రిక్తత

**జయభేరి, విశాఖపట్టణం:**

మధురవాడ పరదేశిపాలెం నారాయణ కళాశాలలో విషాదం చోటుచేసుకుంది. చదువుపై ఒత్తిడికి గురైన ఓ విద్యార్థి కాలేజీ భవనం పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న చంద్ర వంశీ (17), ఒడిశా రాష్ట్రంలోని రాయపూర్ ప్రాంతానికి చెందిన విద్యార్థి. చదువుపై సరైన దృష్టి పెట్టడం లేదని లెక్చరర్ మందలించడంతో, మనస్తాపానికి గురైన చంద్ర వంశీ, కళాశాల భవనంపై నుంచి దూకి తన ప్రాణాలను కోల్పోయాడు.

ఈ ఘటనపై స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (SFI) కార్యకర్తలు కళాశాల వద్ద నిరసనకు దిగారు. విద్యార్థి మృతికి కళాశాల యాజమాన్యమే కారణమంటూ ఆందోళన చేపట్టారు. పరిస్థితి తీవ్రతరం కావడంతో, పీఎంపాలెం పోలీసులు SFI నేతలను అదుపులోకి తీసుకున్నారు.

## తుంకి ఖాల్సా లో నూతన యూనియన్ బ్యాంక్ సేవలు

- యూనియన్ బ్యాంక్ ను ప్రారంభిస్తున్న హైదరాబాద్ జోన్ చీఫ్ జనరల్ మేనేజర్

**జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 13 :**



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ హైదరాబాద్ జోన్ చీఫ్ జనరల్ మేనేజర్ కర్రే భాస్కర్ రావు అన్నారు. గురువారం వర్గల్ మండలంలోని తుంకిఖాల్సా గ్రామంలో యూనియన్ బ్యాంక్ నూతన శాఖను ఆయన ప్రారంభించి మాట్లాడారు.



వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి అన్ని రకాల సౌకర్యాలతో నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. దేశ వ్యాప్తంగా యూనియన్ భ్యాంక్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. అతి తక్కువ వడ్డీకి రుణాలు అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ వికాస్, బ్యాంక్ మేనేజర్ సందీప్ హెచ్ నార్భాగ్, బ్యాంక్ సిబ్బంది, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ టెంపుల్ రన్

**జయభేరి, తిరువనంతపురం :**



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దక్షిణాది పుణ్యక్షేత్ర యాత్రలో భాగంగా కేరళ, తమిళనాడులో ఆలయాలను సందర్శించుకుంటున్నారు. ఇందులో భాగంగా జనవరి 13 గురువారం రోజు ఉదయం తమిళనాడు తంజావూరు చేరుకున్నారు. కుంభకోణం సమీపంలో ఉన్న స్వామిమలై మురుగన్ స్వామిని దర్శించుకున్నారు. పవన్ కళ్యాణ్ తో పాటూ తనయుడు అకీరానందన్ కూడా స్వామిని దర్శించుకున్నాడు. ఈ సందర్భంగా స్వామిమలై ఆలయం విశిష్టత ఏంటి? ఇక్కడకు ఎలా చేరుకోవాలో తెలుసుకుందాం..స్వామిమలై.. తమిళనాడు రాష్ట్రం స్వామిమలై పట్టణంలో ఉన్న ఓ ప్రముఖ పుణ్యక్షేత్రం. తెలుగువారు కుమారస్వామిగా కొలిచే మురుగన్ కొలువైన పుణ్యప్రదేశం ఇది. సుబ్రహ్మణ్యస్వామికి ఆరు ప్రముఖ ఆలయాలున్నాయి..వాటిలో ఒకట స్వామిమలై. ప్రసిద్ధ ద్రావిడ వాస్తుశైలి నిర్మాణంలో ఉండే ఈ ఆలయానికి చారిత్రక ప్రాముఖ్యత ఉంది. మంచి పర్యాటక ప్రదేశం కూడా. భారతదేశం నలుమూలల నుంచి మురుగన్ దర్శనార్థం భక్తులు తరలివస్తుంటారు.స్వామిమలై అంటే "స్వామి కొండ" అని అర్థం. విజయం, జ్ఞానం, విజ్ఞానం కోసం స్వామిని దర్శించుకుంటారు భక్తులు. ఈ ఆలయంలో ఆది కృతిగై పండుగ చాలా ప్రత్యేకం. తమిళ నెలల్లో మొదటిదైన ఆది (జూలై ఆగస్టు)లో జరుపుకుంటారు. ఈ సమయంలో స్వామిమలైకి భక్తులు కాలినడకన చేరుకుని మొక్కులు చెల్లించుకుంటారు. సుబ్రహ్మణ్యస్వామి భక్తులు తప్పనిసరిగా దర్శించుకోవాలని భావించే ఆలయం స్వామిమలై. ఇక్కడ వాతావరణం ఆధ్యాత్మికనే ఆదందాన్ని, మానసిక ప్రశాంతతను కలిగిస్తుందంటారు భక్తులు.

కొండపై మురుగన్ కొలువై ఉండగా..తల్లిదండ్రులైన పార్వతి పరమేశ్వరురు కొండ దిగువ భాగంలో దర్శనమిస్తారు. హిందూ పురాణాల ప్రకారం ఈ ప్రదేశంలో శివుడికి ..మురుగన్ ప్రణవ మంత్రం అర్థాన్ని వివరించాడు. విశ్వం మొత్తం "ఓం" నుంచి వచ్చిందని..అన్నిటికీ మూలం ఓంకారం అని విశ్వసిస్తారు. దీని అర్థాన్ని స్వామిమలైలో తండ్రికి వివరించాడు మరుగున్. శివుడికి ఓకారం అర్థం చెప్పడం ఏంటి అనే సందేహం రావొచ్చు.. దానివెనుక ఓ కథనం చెబుతారు. ఓసారి భృగు మహర్షి తపస్సు చేస్తూ తనకు భంగం కలిగించేవాళ్లు బ్రహ్మ జ్ఞానాన్ని మర్చిపోతారని శాపం ఇస్తాడు. ప్రత్యక్షమైన శివుడిని చూడకపోవడంతో తట్టి లేపుతాడు శివుడు. మహర్షి శివయ్యను చూసి సంతోషిస్తాడు కానీ..తన తపస్సుకి భంగం కలిగించేవారికి ముందుగానే శాపం ఇచ్చిన విషయం గుర్తుచేస్తాడు. పరమేశ్వరుడిని క్షమించమని వేడుకుంటాడు. అప్పుడు ఆ శాపాన్ని తీసుకున్న శివుడు తన తనయుడి ద్వారా శాప విమోచనం జరుగుతుందని చెబుతాడు. అలా.. శివుడు ప్రణవ మంత్రాన్ని మరిచిపోతే మురుగన్ వివరిస్తాడు.



## జాతీయ స్థాయి మహిళా కబడ్డీ పోటీలకు ఎంపిక

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 13 :**

సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బొంగోని రాణి గత ఆరు సంవత్సరాలుగా అనేక రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటూ ఈ గత సంవత్సరంలో జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొని సిద్దిపేట జిల్లా కబడ్డీ జుట్టుకు కెప్టెన్ గా వ్యవహరించి మంచి ప్రతిభ కనబర్చిడంతో, అక్కడ రాష్ట్ర స్థాయి క్యాంప్ ట్రయల్స్ కి ఎంపికైంది. నిన్న జరిగిన ఫైనల్ ఎంపికలలో రాష్ట్ర కబడ్డీ జట్టులో చోటు దక్కించుకుంది. ఈ నెల 14 నుండి 18వ తేదీ వరకు హర్యానా రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటుంది, ఈ సీనియర్ జాతియ స్థాయి మహిళా కబడ్డీ పోటీలకు జిల్లా నుండి ఎంపికపట్ల సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ప్రెసిడెంట్ ఎన్ సి సంతోష్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ళ శివ కుమార్ మాట్లాడుతూ సీనియర్ మహిళా విభాగంలో జాతీయ స్థాయిలో సిద్దిపేట నుండి వెళ్ళడం ఇదే తొలిసారి అని, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టు హర్యానాకి వెళ్ళడానికి క్రిడాకారులందరికి విమాన ప్రయాణం కల్పించడం ఇదే తొలిసారి అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టు మరింత బలంగా మార్చడానికి ఈ ఎంపికలు చాలా పారదర్శకంగా జరిగాయని కబడ్డీ క్రిడాభివృద్ధికి కృషిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మద్ది మహేందర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా కబడ్డీ క్రిడాలోకం ఎప్పుడూ రుణపడి ఉంటుందని తెలిపారు. అలాగే సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గద్దల రమేష్, సంపంగి రాజు ప్రేమ్ నారాయణ, రంగనాథ్, సంయుక్త కార్యదర్శులు శ్రీకాంత్, నరేంద్ర బాబు, మహేష్, కరుణాకర్, సిద్దిపేట జిల్లా మహిళా కమిషన్ కబడ్డీ కార్యవర్గం సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## పోస్టర్ ఆవిష్కరణ



**జయభేరి, రాజన్న సిరిసిల్ల జిల్లా :**

రాష్ట్రస్థాయి కుంగ్ ఫు, కరాటే పోటీలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ శ్రీ అఖిల్ మహాజన్ చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించడం జరిగింది. అలాగే ఇట్టి పోటీలకు అఖిల్ మహాజన్ ని ఆహ్వానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాస్టర్ అన్నపూర్ణ మాస్టర్ సప్త ఋషి, మాస్టర్ శ్రీనివాస్ పోటీల నిర్వాహకులు వడ్నాల శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

# గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి

- వల్లభనేని వంశీ సహా మొత్తం 88 మందిపై కేసు నమోదు

**జయభేరి, అమరావతి:**





గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసులు ఇవాళ (గురువారం) అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ సహా మొత్తం 88 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. టీడీపీ కార్యాలయంలో పని చేస్తున్న సత్యవర్ధన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయ్యింది. అయితే రెండ్రోజుల క్రితం హఠాత్తుగా సత్యవర్ధన్ కేసును వెనక్కి తీసుకున్నారు. అయితే వంశీ, అతని అనుచరులు సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి బెదిరింపులు దిగారని టీడీపీ శ్రేణులు ఆరోపించారు. అందుకే అతను కేసు వెనక్కి తీసుకున్నారని పోలీసులకు చెప్పారు. ఈ మేరకు సత్యవర్ధన్‌ను పోలీసులు విచారించగా నిజమేనని తేలింది. దీంతో హైదరాబాద్‌లో ఉన్న వల్లభనేని వంశీని పోలీసులు అరెస్టు చేసి విజయవాడకు తరలించారు. అయితే వల్లభనేని వంశీపై మరో రెండు కేసులు నమోదయ్యే అవకాశం కనిపిస్తోంది. గన్నవరం నియోజకవర్గంలో 2019 ఎన్నికల సందర్భంగా నకిలీ పట్టాల పంపిణీ సహా వైసీపీ హయాంలో మట్టి కుంభకోణంపైనా వంశీపై కేసులు నమోదు అయ్యేఅవకాశం ఉంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో మట్టి అక్రమ తవ్వకాలపై కుప్పలు తెప్పలుగా ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులపై విచారణ చేసిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ విభాగం రూ.210 కోట్ల మేర అక్రమ తవ్వకాలు జరిగాయని తేల్చింది. రాయల్టీ, సీనరేజ్ చెల్లించకుండానే తవ్వకాలు జరిపారని, అక్రమ తవ్వకాలతోపాటు విధించిన జరిమానా మొత్తం కలిపి ఆ విలువ రూ.210 కోట్లకు చేరిందని అధికారులు నివేదిక రూపొందించారు. అయితే విజిలెన్స్ ఫైల్ ఏపీ ప్రభుత్వం వద్దే పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఫైల్‌ను కూడా ఎన్డీయే ప్రభుత్వం త్వరలో బయటకు తీసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ కేసు విచారణను ఏసీబీ లేదా సీఐడీ అప్పగించాలని ఇప్పటికే నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఒకవేళ వంశీకి కిడ్నాప్ కేసులో బెయిల్ వస్తే వెంటనే ఈ కేసులు బయటకు వచ్చే అవకాశం కనిపిస్తోంది.



# ప్రారంభం అయిన తెలంగాణ కుంభమేళా

- సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతర
- వన దేవతలను దర్శించుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

**జయభేరి, మేడారం :**

తాడ్వాయి మండలం లోని మేడారం లో ఈ రోజు మొదలైన ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర శ్రీ సమ్మక్క సారలమ్మ మినీ మేడారం వన దేవతలను దర్శించుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క. ఈ సందర్భంగా వన దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించిన సీతక్క. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ రోజు నుండి నాలుగు రోజుల పాటు జరిగే మినీ మేడారం జాతరకు 10 నుండి 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో దానికి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. నాలుగు రోజులపాటు జరిగే జాతర పరిసరాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మేడారంలో నిరంతర నాణ్యమైన వైద్య సేవలు వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ, అని వైద్య శాఖ సిబ్బంది అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర సమయాలలో ఇబ్బందులకు గురయ్యే వారిని జిల్లా కేంద్రానికి తరలించడానికి వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గద్దెల ప్రాంతంలో క్యూ లైన్ల వద్ద తొక్కిసలాట జరగకుండా చోరీ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జంపన్న వాగు, గద్దెల ప్రాంతం, మేడారం పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్మికులచే నిరంతరం శుభ్రంచేయించాలని తెలిపారు. భారీ సంఖ్యలో వాహనాలు వచ్చిన పక్షంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని, నిరంతరం పోలీస్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న సందర్భంగా గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిర్లను ఏర్పాట్లు చేశామని, దాదాపు 5 కోట్ల 30 లక్షల రూపాయలతో వివిధ పనులను పూర్తి చేయడం జరిగిందని వివరించారు. జాతరను పురస్కరించుకొని పలుచోట్ల ప్రత్యేకంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేశామని, త్రాగునీటి కొరత ఏర్పడకుండా నిరంతరం నీటిని సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే జాతరను పురస్కరించుకొని ఆర్టీసీ అధికారులు హనుమకొండ జిల్లా కేంద్రం నుండి నిరంతరం బస్సులను మేడారం నడిపించనున్నారని, జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. వనదేవతలను దర్శించుకుని సురక్షితంగా ఎవరి ఇండ్లకు వారు వెళ్లే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ , కాంగ్రెస్ పార్టీ ములుగుబ్ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ కార్డుల కోసం పడిగాపులు

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 13:**

తెలంగాణలో రేషన్ కార్డుల కోసం జనం క్యూ కడుతున్నారు. మీ సేవ కేంద్రాల వద్దకు జనం బారులు తీరారు. గంటల తరబడి నిలబడి మరీ తమకు రేషన్ కార్డులు కావాలంటూ దరఖాస్తులు చేసుకున్నారు. గ్రామసభలు జరిపినా అందులో కొందరికే రేషన్ కార్డులు మంజూరయ్యాయి. ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్నా వారి దరఖాస్తులు ఏమయిపోయాయో? కూడా తెలియదు. మరోసారి మీ సేవా కేంద్రాల నుంచి దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేయడంతో ఒక్కసారిగా జనం పోటెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిన నాటి నుంచి కొత్త దరఖాస్తుల కోసం లక్షలాది మంది ఎదురు చూపులు చూస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ రకంగా దరఖాస్తులను కోరలేదు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది తర్వాత రేషన్ కార్డులదారులు దరఖాస్తు చేసుకోవాలని కోరడంతో తమకు తెలుపు రంగు రేషన్ కార్డులు కావాలంటూ ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకుంటున్నారు. తెలుపు రంగు రేషన్ కార్డులుంటే ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలన్నీ దక్కుతాయన్న భావనతో పాటు తమకు ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తినా పైసా ఖర్చు లేకుండా ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యం అందుతుందని భావించి రేషన్ కార్డుల కోసం ఎగబడుతున్నారు.ఇక విద్యార్థులకు ఫీజు రీ ఎంబర్స్ మెంట్ వంటి పథకం కూడా అందాలంటే తెలుపు రంగు రేషన్ కార్డు అవసరం. అలాగే ఇందిరమ్మ ఇల్లు కావాలన్నా ఈ కార్డు ముఖ్యం కావడంతో జనం దాని కోసం క్యూ కట్టారు.. మీ సేవా కేంద్రాలన్నీ హైదరాబాద్ లో కిటకిటలాడిపోతున్నాయి. మీ సేవా కేంద్రాల్లో వచ్చే వారిలో 90 శాతం రేషన్ కార్డుల కోసమే వస్తున్నారని చెబుతున్నారు. అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించడంతో పాటు మార్చి నెల చివర వరకూ డెడ్ లైన్ విధించడంతో ఒక్కసారిగా జనం కార్డులు కావాలంటూ దరఖాస్తు చేసుకుంటున్నారు. ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి ఒకేసారి నాలుగు పథకాలను గ్రౌండ్ చేయడంతో అయితే ఎక్కువగా రేషన్ కార్డుల కోసమే అత్యధిక దరఖాస్తులు వచ్చాయని అధికారులు చెబుతున్నారు. వీటన్నింటినీ వడపోసి అర్హులైన వారిని గుర్తించి రేషన్ కార్డులు అందరికీ జారీ చేస్తామని అధికారులు చెబుతున్నారు. దీంతో తెలంగాణలో తెలుపు రంగు రేషన్ కార్డుకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది.

# అవినాష్ కళాశాల ఎదుట ఆందోళ

**జయభేరి, సికింద్రాబాద్:**

సికింద్రాబాద్ అవినాష్ కళాశాల ఎదుట విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. ఇటీవల కళాశాలలో ఇద్దరు విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. అకారణంగా రాహుల్ ను కళాశాల నుండి తొలగించారని విద్యార్థి సంఘాలు అందోళనకు దిగాయి. వెంటనే కళాశాల యాజమాన్యం రాహుల్ ను తిరిగి చేర్చుకోవాలని డిమాండ్ చేసారు. కళాశాల వద్ద భారీగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసారు. .. ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసారు.

# మేడ్చల్ శ్రీ చైతన్య పాఠశాలలో పర్నిచర్ ధ్వంసం

**జయభేరి, మేడ్చల్:**

మేడ్చల్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల వద్ద ఉద్రిక్తత నెలకొంది. మృతి చెందిన అఖిల కుటుంబానికి న్యాయం చేయాలంటూ బీజేవైఎం, ఎస్ఎఫ్ఐ నేతలు కార్యకర్తలు ధర్నాకు దిగారు. పాఠశాలలోకి చొరబడి ఫర్నిచర్ ధ్వంసం చేసారు. పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేసారు. అఖిలవది ఆత్మహత్య కాదు.. శ్రీ చైతన్య హత్య అని అన్నారు. విద్యార్థిని కుటుంబానికి 5 కోట్లు నష్టపరహారం చెల్లించాలని బీజేవైఎం డిమాండ్ చేసింది. జిల్లా విద్యాధికారి దిగి రావాలని నినాదాలు చేసారు. చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ అంటేనే మోసం..దగా

- ఎమ్మెల్సీ కవిత

**జయభేరి, హైదరాబాద్:**



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలుచేసారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసుల గురించి తీవ్రంగా స్పందించారు. పింక్ బుక్ లో అన్ని రాసుకుంటున్నాం. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి చెల్లిస్తాం. లెక్కలు ఎలా రాయాలో మాకూ తెలుసు... మీ లెక్కలు తీస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. రైతు డిక్లరేషన్ పై నిలదీస్తారని రాహుల్ గాంధీ వరంగల్ పర్యటనను రద్దు చేసుకున్నారు. సామాజిక మాధ్యమాల్లో చిన్న విమర్శ చేసినా సీఎం రేవంత్ భయపడుతున్నారు. పోస్టు చేసిన మరుసటి నాడే ఇంటికి పోలీసులు వచ్చి వేధిస్తున్నారు. దేశవ్యాప్తంగా రాజ్యాంగాన్ని పట్టుకొని రాహుల్ గాంధీ తిరుగుతారు... కానీ తెలంగాణ రేవంత్ రెడ్డి మాత్రం రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే దగా, మోసం. కేసీఆర్ హయాంలో గ్రామాల్లో నీళ్లు పారాయి.. నిధులు పారాయి. కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి భయపడి 2001 లో ఆఘమేఘాలపై దేవాదుల ప్రాజెక్టుకు చంద్రబాబు శంకుస్థాపన చేశారు. కానీ ఉమ్మడి రాష్ట్రంలో ఆ ప్రాజెక్టు ముందుకు సాగలేదని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ దేవాదుల ప్రాజెక్టు పనులను చేయించారు. 95 పూర్తయిన సమ్మక్క సారక్క బ్యారేజీ పనులను పూర్తి చేయలేని చేతగాని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం. కేవలం 5 శాతం పనులను పూర్తి చేయలేని అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వానిది. స్టేషన్ గణపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదు. అవకాశవాదం కోసం కడియం శ్రీ హరి పార్టీ మారారు. కడియం శ్రీహరిని ప్రజలు క్షమించే ప్రసక్తే లేదు. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టులో పిటిషన్ వేసింది. న్యాయ వ్యవస్థపై మాకు సంపూర్ణ విశ్వాసం ఉంది. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ కు అనుకూలమైన తీర్పు వస్తుందన్న నమ్మకముంది. ఉప ఎన్నిక వస్తే అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ జెండా ఎగరేస్తుంది. రూ 2500 ఇవ్వకుండా, స్కూటీలు ఇవ్వకుండా ప్రభుత్వం మహిళలను వేధిస్తోంది. కళ్యాణ లక్ష్మీ, కేసీఆర్ కిట్ లు మాయమయ్యాయి. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి మానవత్వం లేదు. కళ్యాణలక్ష్మీతో పాటు తులం బంగారం ఇవ్వాల్సిందే. ఆడబిడ్డలను మోసం చేసిన మహమ్మారి కాంగ్రెస్ ప్రభుత్వం. విదేశీ విద్యా స్కాలర్ షిప్ నిధులు కూడా విడుదల చేయని దౌర్భాగ్య పరిస్థితి వుందని అన్నారు. ఫీజు రియింబర్స్ మెంట్ చేయకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం. రైతు భరోసా పేరిట రైతులను మోసం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి. రుణమాఫీ అందరికీ కాలేదు.. కానీ పూర్తయిందని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం. సంక్రాంతి నుంచి సన్నబియ్యం ఇస్తామని చెప్పి ఇంకా ఇవ్వలేదు. కాంగ్రెస్ అబద్ధాలను ప్రజల్లో ఎండగడుతాం. తప్పకుండా బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు.

# కొత్త ఇన్ కమ్ ట్యాక్స్ బిల్లు

**జయభేరి, న్యూఢిల్లీ, పిబ్రవరి 13 :**




ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, గురువారం, 13 ఫిబ్రవరి 2025 లోక్‌సభలో కొత్త ఆదాయ పన్ను బిల్లు 2025ను ప్రవేశపెట్టారు. దీనికి ముందు, 07 ఫిబ్రవరి 2025న, కేంద్ర మంత్రివర్గం ఈ బిల్లును ఆమోదించింది. కొత్త ఆదాయ పన్ను బిల్లు, ప్రస్తుతం ఉన్న దాదాపు 60 ఏళ్ల నాటి ఆదాయ పన్ను చట్టం 1961 స్థానంలో మనుగడలోకి వస్తుంది. పన్ను వ్యవస్థను సరళంగా, పారదర్శకంగా & మరింత ప్రభావవంతంగా మార్చడం కొత్త బిల్లు ఉద్దేశం. కొత్త ఆదాయ పన్ను బిల్లులోని ప్రతిపాదిత సంస్కరణలు....

**'పన్ను సంవత్సరం' వాడకం:** కొత్త బిల్లు 'అసెస్‌మెంట్ ఇయర్' అనే పదాల స్థానంలో 'పన్ను సంవత్సరం' (Tax Year) పదాలను తీసుకొస్తుంది. పన్ను సంవత్సరం ఏప్రిల్ 01 నుంచి మార్చి 31 వరకు, 12 నెలల కాలం ఉంటుంది. కొత్త వ్యాపారాలకు పన్ను సంవత్సరం: కొత్త వ్యాపారం లేదా వృత్తిని ప్రారంభించినట్లయితే, దాని పన్ను సంవత్సరం ఆ రోజు నుంచి ప్రారంభమై అదే ఆర్థిక సంవత్సరం చివరిలో ముగుస్తుంది.

**మెరుగైన చట్టపరమైన భాష:** కొత్త బిల్లు చట్టపరమైన పదాలను సరళీకరించింది, పెద్ద వాక్యాలను కుదించింది & సామాన్యులు కూడా అర్థం చేసుకునేలా మార్చింది.

**పేజీలు కుదింపు:** ప్రస్తుత చట్టంలో ఉన్న 823 పేజీలకు బదులుగా, కొత్త ఆదాయ పన్ను బిల్లును 622 పేజీలలో తయారు చేశారు.

ఛాప్టర్లు & సెక్షన్లలో పెరుగుదల: బిల్లులోని అధ్యాయాల సంఖ్య ప్రస్తుత చట్టం & కొత్త బిల్లులో 23గానే ఉంది. కానీ, సెక్షన్ల సంఖ్య 298 నుంచి 536కి పెరిగింది.

**షెడ్యూళ్లలో పెరుగుదల:** షెడ్యూల్‌ల సంఖ్య ప్రస్తుత చట్టంలో 14 ఉంటే, బిల్లులో 16కు పెరిగింది.సంక్లిష్ట నిబంధనలు: పాత చట్టంలో ఉన్న సంక్లిష్ట వివరణలు & నిబంధనలను కొత్త బిల్లులో తొలగించారు. దీనివల్ల, వాటిని అర్థం చేసుకోవడం సులభం అవుతుంది.

**వర్చువల్ డిజిటల్ ఆస్తులపై కఠినమైన నియమాలు:** క్రిప్టో కరెన్సీల వంటి వర్చువల్ డిజిటల్ ఆస్తులను ఇప్పుడు నాన్ వెల్లడించని ఆదాయం కింద పరిగణిస్తారు.

**పన్ను ఎగవేతను అరికట్టడానికి చర్యలు:** పారదర్శకతను పెంచడానికి & పన్ను ఎగవేతను అరికట్టడానికి డిజిటల్ లావాదేవీలు, క్రిప్టో ఆస్తులపై కఠినమైన నిబంధనలు అమలు చేస్తారు.

పన్ను చెల్లింపుదారుల చార్టర్: కొత్త బిల్లులో పన్ను చెల్లింపుదారుల చార్టర్ కూడా ఉంది. ఇది, పన్ను చెల్లింపుదారుల హక్కులను కాపాడుతుంది, పన్ను పరిపాలనను పారదర్శకంగా చేస్తుంది.

**కొత్త ఆదాయ పన్ను బిల్లును ఎందుకు ప్రవేశపెట్టారు?**

ప్రస్తుత ఆదాయ పన్ను చట్టం 1961లో అమలులోకి వచ్చింది. ఇది ఆరు దశాబ్దాల నాటిది కావడం వల్ల సాంకేతికంగా సంక్లిష్టంగా & ఆచరణాత్మకంగా ఇబ్బందికరంగా మారింది. దీనిలో కాలానుగుణంగా మార్పులు చేసినప్పటికీ, అది నేటి డిజిటల్ & ఆధునిక ఆర్థిక వ్యవస్థకు పూర్తి అనుకూలంగా లేదు. కాలక్రమేణా భారత ఆర్థిక వ్యవస్థలో అనేక ప్రధాన మార్పులు వచ్చాయి, కానీ పన్ను వ్యవస్థలో ఇప్పటికీ పాత నిర్మాణమే ఉంది. ఈ కారణంగా, పన్ను చెల్లింపుదారులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. పన్ను వ్యవస్థను సరళీకృతం చేయడానికి, పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కలిగించడానికి, సమ్మతి ప్రక్రియను సులభంగా మార్చడానికి భారత ప్రభుత్వం కొత్త ఆదాయ పన్ను బిల్లు 2025ను ప్రవేశపెట్టింది.

పాత చట్టంలోని సమస్యలు

సంక్లిష్టమైన పన్ను నియమాలను అర్థం చేసుకోవడంలో ఇబ్బంది పడుతున్నారు.

పన్ను రిటర్నులను దాఖలు చేయడంలో & పాటించడంలో పరిపాలనాపరమైన ఇబ్బందులు పెరిగాయి.

పన్ను వివాదాల పరిష్కారం చాలా నెమ్మదిగా, సంక్లిష్టంగా ఉంది.

డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు తగ్గట్లుగా సరైన నిబంధనలు లేవు.

**కొత్త పన్ను చట్టం వల్ల సామాన్యులకు ప్రయోజనం ఏంటి?**

2025 బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త పన్ను శ్లాబులను ప్రకటించారు, రూ. 12 లక్షల వరకు వార్షిక ఆదాయానికి మిహాయింపు ఇచ్చారు. ఇది, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం ఇస్తుంది. దీంతో పాటు, పన్ను దాఖలు సులభతరం అవుతుంది, కాగితపు పని తగ్గుతుంది, ఆన్‌లైన్ టాక్స్ రిటర్న్ దాఖలుకు ప్రోత్సాహం పెరుగుతుంది. కొత్త పరిష్కార యంత్రాంగం పన్ను వివాదాలను త్వరగా పరిష్కరిస్తుంది. కొత్త చట్టం అమల్లోకి వస్తే, డిజిటల్ చెల్లింపులు & వ్యాపారాలకు మరింత ప్రోత్సహం లభిస్తుంది.

# మంచు మోహన్ బాబుకు ముందస్తు బెయిల్




**జయభేరి, హైదరాబాద్, పిబ్రవరి 13:**

మంచు ఫ్యామిలీలో జరిగిన వివాదాలను కవర్ చేసేందుకు వెళ్లిన మీడియాపై దాడి చేసిన కేసులో మంచు మోహన్ బాబుకు ఊరట లభించింది. ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. గత డిసెంబర్‌లో ఆయన నివాసం వద్ద వివాదం చెలరేగింది. చిన్న కుమారుడు మంచు మనోజ్ ఇంట్లోకి వెళ్లేందుకు యత్నించారు. గేట్లు తోసుకొని లోనికి చొచ్చుకెళ్లారు. ఆయనతోపాటు మీడియా ప్రతినిధులు కూడా వెళ్లారు. మీడియా ప్రతినిధులు వెళ్తున్న టైంలోనే అటు నుంచి మోహన్ బాబు రావడం చూశారు. ఆయన వద్దకు చేరుకున్న ఓ మీడియా ప్రతినిధి వివాదంపై ప్రశ్నలు అడగడం ప్రారంభించారు. దీంతో తీవ్ర ఆగ్రహం ఊగిపోయిన మోహన్ బాబు మైకు లాక్కొని దాడి చేశారు. బూతులతో విరుచుకుపడ్డారు. మోహన్ బాబు చేసిన దాడిలో గాయపడిన ఆ మీడియా ప్రతినిధి కేసు పెట్టారు. విధుల్లో ఉన్న తనపై చేయి చేసుకొని గాయపరిచారని హత్యాయత్నం కింద కేసు పెట్టారు. ఈ కేసులో పలు మార్లు నోటీసులు జారీ చేసిన పోలీసులకు దొరక్కుండా తిరుగుతున్నారు. తెలంగాణ హైకోర్టులో బెయిల్ కోసం ప్రయత్నించి విఫలమైన మోహన్ బాబు సుప్రీంకోర్టు ఆశ్రయించారు. చివరకు అక్కడ ముందస్తి బెయిల్ లభించింది. దాడి చేసిన మోహన్ బాబు మాత్రం తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. చివరకు మీడియాపై ఎందుకు దాడి చేయాల్సి వచ్చిందో కూడా వివరణ ఇస్తూ లెటర్స్, వీడియోలు, ఆడియో విడుదల చేశారు. వివాదం మరింత ముదిరిపోవడంతో మోహన్‌బాబు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అయితే ఒక రోజు సడెన్‌గా తాను చేసిన దాడిలో గాయపడిన మీడియా ప్రతినిధిని ఆసుపత్రిలో పరామర్శించారు. ఆసుపత్రిలో రిపోర్టర్‌ను పరామర్శించిన మోహన్ బాబు తాను చేసిన దానికి చింతిస్తున్నట్టు చెప్పారు. ఏ సహాయం కావాలన్నా చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. రిపోర్టర్ ఫ్యామిలీతో కూడా మాట్లాడారు. జరిగిన దానికి క్షమాపణలు చెప్పారు. కుటుంబంలో జరిగిన వివాదంతోనే ఇలాంటివి జరిగాయని గ్రహించిన పోలీసులు మంచు ఫ్యామిలీకి వార్నింగ్ ఇచ్చారు. రిపీట్ అయితే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంక్రాంతి టైంలో కూడా తిరుపతిలో మళ్లీ గొడవలు చెలరేగాయి. అక్కడ కూడా ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్నారు. పోలీసులు జోక్యంత అవి సద్దుమణిగాయి.

# చికెన్ సెంటర్లపై అధికారుల దాడులు

- కుళ్లిన చికెన్ గుర్తింపు

**జయభేరి, సికింద్రాబాద్:**

బేగంపేట్ అన్నా నగర్ లో అక్రమంగా నిల్వ ఉంచిన చికెన్ సెంటర్ లపై కంటోన్మెంట్ ఆహార భద్రత అధికారులు, టాస్క్ ఫోర్స్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. దాదాపు 600 కిలోల కుళ్లిన చికెన్ ను నిల్వ ఉంచి విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. పూర్తిగా కుళ్ళి పాడైపోయిన స్థితిలో ఉన్న చికెన్ న్ విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. ఎస్ఎస్ఎస్, రవి చికెన్ దుకాణాలలో 600 కిలోల చికెన్ ను స్వాధీనం చేసుకున్నారు. రెండు మూడు నెలల పాటు నిల్వ ఉంచిన తక్కువ ధరకు మద్యం దుకాణాలు బార్లకు విక్రయిస్తున్నట్లు అధికారులు తెలిపారు. స్థానికుల ఫిర్యాదు మేరకు దాడులు నిర్వహించిన కంటోన్మెంట్, టాస్క్ ఫోర్స్ అధికారులు పాడైపోయిన చికెన్ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల బర్డ్ ఫ్లూ విస్తరిస్తున్న నేపథ్యంలో కుళ్ళిన చికెన్ విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.



# పొట్టి వైట్ గౌనులో కృతి శెట్టి అందాల విందు

### వాలెంటైన్స్ లేక గాలెంటైన్స్ ఏ సెలబ్రేషన్?

అందాల నటి కృతి శెట్టి పొట్టి వైటు గౌనులో అందాల విందు చేసింది. వాలెంటైన్స్ డేనా లేక గాలెంటైన్స్ డేనా ఏం సెలబ్రేట్ చేసుకుంటున్నారంటూ అభిమానులను అడుగుతోంది.

కృతి శెట్టి రోజురోజుకూ తన హాట్‌నెస్ డోసు పెంచేస్తోంది. వాలెంటైన్స్ డే ముందు రోజు ఈ ముద్దుగుమ్మ చేతిలో ఇలా పూల గుత్తితో మెస్మరైజ్ చేసింది.

కృతి గురువారం (ఫిబ్రవరి 13) తన ఇన్‌స్టాగ్రామ్ లో ఈ వైట్ గౌన్ ఫొటోషూట్ ఫొటోలను షేర్ చేసింది. వాలెంటైన్స్ డే లేక గాలెంటైన్స్ డే ఏం సెలబ్రేట్ చేసుకుంటున్నారు అనే క్యాప్షన్ తో ఈ ఫొటోలను ఆమె పోస్ట్ చేసింది. ఈ వైట్ గౌనులో కృతి ఓ ఏంజెల్ లా కనిపిస్తోందంటూ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. వైట్ రోజ్, సో ప్రెట్టీ, లవ్ యూ అనే కామెంట్స్ కూడా చాలానే వస్తున్నాయి





# నేటి నుంచే వుమెన్స్ ప్రీమియర్ లీగ్ 2025

**వుమెన్స్ ప్రీమియర్ లీగ్ 2025కు టైమ్ దగ్గర పడింది. నేటి నుంచి ఈ మెగా లీగ్ ప్రారంభం కాబోతోంది. మరి ఇందులో పాల్గొనబోయే ఐదు టీమ్స్ పూర్తి వివరాలు ఇక్కడ చూడండి.**

వుమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) కొత్త సీజన్ నేటి నుంచి జరగనుంది. ఈ లీగ్ మొదటి మ్యాచ్ లో గుజరాత్ జెయింట్స్, డిఫెండింగ్ ఛాంపియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనున్నాయి. వడోదరలో తొలి మ్యాచ్ జరగనుంది. మరి ఈ లీగ్ లో పాల్గొనబోయే ఐదు టీమ్స్ ఏవో చూద్దామా?

**ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్ ఇదే:** మెగ్ లానింగ్ (కెప్టెన్), జెమిమా రోడ్రిగ్స్, షెఫాలి వర్మ, స్నేహ దీప్తి, ఆలిస్ క్యాప్సి, అనబెల్ సదర్లాండ్, అరుంధతి రెడ్డి, జెస్ జోనాసెన్, మారిజాన్ కాప్, మిన్ను మణి, ఎన్ చర్ని, నికి ప్రసాద్, రాధ జాదవ్, శిఖా పాండే, నందిని కశ్యప్, సారా బ్రైస్, తాన్యా భాటియా, టీటస్ సాధు.

**ముంబై ఇండియన్స్ టీమ్ ఇదే:** హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), అక్షిత మహేశ్వరి, అమన్దీప్ కౌర్, అమన్‌జ్యోత్ కౌర్, అమిలియా కెర్, క్లోయ్ ట్రయాన్, హైలీ మాథ్యూస్, జింతిమణి కలితా, కీర్తన బాలకృష్ణన్, నాడిన్ డి'క్లార్క్, నాట్ సివర్, పూజా వస్త్రకర్, సజీవన్ సజనా, సంస్కృతి గుప్తా, జి కమలిని, యశ్విక భాటియా, సైకా ఇషాక్, షబ్నీమ్ ఇస్మాయిల్.

**యుపి వారియర్స్ టీమ్ ఇదే:** దీప్తి శర్మ (కెప్టెన్), ఆరుషి గోయెల్, కిరణ్ నవ్గిర్, శ్వేతా షెరావత్, బృందా దినేష్, చమరి ఆటపట్టు, షినెల్లే హెన్రీ, గ్రేస్ హారిస్, క్రాంతి గౌడ్, పూనమ్ ఖేమనార్, సోఫీ ఎక్లెస్టోన్, తాలియా మెక్ గ్రా, ఉమా చెత్రి, అలనా కింగ్, అంజలి సర్వాని, గౌహర్ సుల్తానా, రాజేశ్వరి గైక్వాడ్, సైమా ఠాకూర్.

**ఆర్సీబీ టీమ్ ఇదే:** స్మృతి మంధాన (కెప్టెన్), డాని వాట్, సబ్బినేని మేఘన, ఆశా శోభన, చార్లీ డీన్, ఎలిస్ పెర్రీ, జార్జియా వార్హామ్, హీథర్ నైట్, విజే యోషిత, కనిక అహుజా, కిమ్ గార్త్, ప్రేమా రావత్, రాఘవి బిస్త్, శ్రేయాంక పాటిల్, రిచా ఘోష్, ఏక్తా బిస్త్, జాగ్రవి పవర్, రేణుకా సింగ్

**గుజరాత్ జెయింట్స్ టీమ్ ఇదే:** అష్లే గార్డనర్ (కెప్టెన్), భారతి ఫుల్మాలి, లారా ఉల్వర్ట్, ఫోబీ లిచ్ఫీల్డ్, సిమ్రన్ షేక్, డేనియల్ గిబ్సన్, దయాలన్ హేమలత, దీంద్రా డోటిన్, హర్లీన్ దేవల్, సాయిలి సాత్ఘరే, తనూజ కనోవర్, బెత్ మూనీ, కాశ్వి గౌతమ్, మన్నత్ కాశ్యప్, మేఘన సింగ్, ప్రకాశిక నాయక్, ప్రియా మిశ్రా, షబ్నమ్ షాకిల్.



# నేషనల్ క్రష్‌లాంటి ట్యాగ్స్ వల్ల టికెట్లు అమ్ముడుపోవు

**రష్మిక మందన్నా తనకు ఉన్న నేషనల్ క్రష్ ట్యాగ్ గురించి స్పందించింది. ఆమె నటించిన ఛావా మూవీ శుక్రవారం (ఫిబ్రవరి 14) రిలీజ్ కానున్న నేపథ్యంలో పీటీఐతో మాట్లాడింది. ఈ ట్యాగ్స్ కేవలం ట్యాగ్స్ మాత్రమే అని ఆమె అభిప్రాయపడింది.**

రష్మిక మందన్నా.. ఇప్పుడో పాన్ ఇండియా స్టార్ హీరోయిన్. యానిమల్, పుష్ప రెండు పార్ట్ లతో ఆమె రేంజ్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఇప్పటికే నేషనల్ క్రష్ అనే ట్యాగ్ సొంతం చేసుకున్న ఆమె.. తాజాగా ఆ ట్యాగ్ పై స్పందించింది. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. ఈ ట్యాగ్స్ వల్ల టికెట్లు అమ్ముడుపోవని అనడం గమనార్హం.

**నేషనల్ క్రష్ ట్యాగ్‌పై రష్మిక**

ఛావా మూవీ రిలీజ్ సందర్భంగా పీటీఐతో రష్మిక మాట్లాడింది. "ఇలాంటి ట్యాగ్స్ కెరీర్లో ఏమీ తోడ్పడవు. అవి కేవలం అభిమానుల ప్రేమ నుంచే వస్తాయి. వాళ్లు అలా పిలవాలనుకుంటారు.. పిలుస్తారు..

కానీ ఈ ట్యాగ్స్ కేవలం ట్యాగ్స్ మాత్రమే. మనం చేసే సినిమాలు, ప్రేక్షకుల ప్రేమే వాళ్లు కొనే టికెట్ల రూపంలోకి మారతాయి. అదే నాకు ప్రత్యేకం" అని రష్మిక అభిప్రాయపడింది.

**హిందీ, తెలుగు మధ్య జర్నీపై..**

ఇటు తెలుగు, అటు హిందీ సినిమాల్లో రష్మిక బిజీగా ఉంటున్న విషయం తెలిసిందే. దీనిపైనా రష్మిక స్పందించింది. ఇప్పుడిది తనకో సవాలుగా మారిందని ఆమె అభిప్రాయపడింది. "నిజాయతీగా చెప్పాలంటే ఇప్పుడో ఈవెంట్ సౌత్ లో, మరొకటి హిందీలో ఒకే సమయానికి అయితే నాకు కష్టమే.

కానీ అన్ని ప్రాంతాల నుంచి నాకు లభించిన ప్రేమను చూస్తుంటే.. నా నిద్రను త్యాగం చేసి అన్ని ఈవెంట్స్ కవర్ చేయాలనిపిస్తుంది. నేనెప్పుడూ ప్రేక్షకులే ప్రాధాన్యం ఇస్తాను. వాళ్ల ప్రేమే నాకు ముఖ్యం. అదే నన్ను ముందుకు నడిపిస్తోంది. అందుకే రెండు, మూడు సినిమాలు ఒకే సమయంలో చేయగలుగుతున్నాను. రెండు షిఫ్ట్ లు చేసినా సరే అనిపిస్తుంది" అని రష్మిక చెప్పింది.

**ఛావా మూవీ గురించి..**

రష్మిక మందన్నా.. విక్కీ కౌశల్ తో కలిసి ఛావా మూవీలో నటించింది. శివాజీ తనయుడు ఛత్రపతి శంభాజీ మహరాజ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన సినిమా ఇది. మొఘల్ చక్రవర్తి ఔరంగాజేబుతో తలపడిన గొప్ప చక్రవర్తి ఆయన. ఈ సినిమాలో విక్కీ కౌశల్ ఆయన పాత్రలో నటించాడు.

లక్ష్మణ్ ఉటేకర్ డైరెక్ట్ చేశాడు. ఈ మూవీలో శంభాజీ భార్య యేసుబాయి పాత్రలో ఆమె నటించింది. ఈ సినిమాపై రష్మిక స్పందించింది. "అసలు ఈ మూవీ నా దగ్గరికి వస్తుందని అనుకోలేదు. ఇదో గొప్ప అవకాశం. కొన్ని నెలల పాటు భాషపై పట్టు సాధించడానికి ప్రయత్నించాను. మేం ఎలా అనుకున్నామో అలాగే వచ్చిందీ సినిమా" అని రష్మిక చెప్పింది.



# ఓటీటీలోకి వచ్చేసిన మలయాళం యాక్షన్ థ్రిల్లర్ మూవీ..

గతేడాది థియేటర్లలో విడుదలై భారీ విజయాన్ని అందుకున్న మోస్ట్ వయోలెంట్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ మార్కో. ఈ సినిమా డిసెంబర్ 20న రిలీజ్ అయి బ్లాక్ బ్సటర్ హిట్ గా నిలిచింది. దాదాపు రూ.30 కోట్ల బడ్జెట్ తో నిర్మించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.115 కోట్లు వసూలు చేసి రికార్డ్ సృష్టించింది. హనీఫ్ అదేనీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మలయాళీ స్టార్ హీరో ఉన్ని ముకుందన్ ప్రధాన పాత్రలో నటించాడు. ఇందులో సిద్ధిఖీ, జగదీష్, అభిమన్యులాంటి హీరోలు సైతం నటించారు. ఈ చిత్రంలో వయోలెన్స్ మరీ ఎక్కువగా ఉందంటూ విమర్శలు సైతం వచ్చాయి. ప్రతి క్షణం ఒళ్లుగగుర్పొడిచే సీన్లతో వణుకుపుట్టించేలా తెరకెక్కించారు హనీఫ్ అదేనీ. యాక్షన్ లవర్స్ ను బాగా ఆకట్టుకుంది ఈ సినిమా. థియేటర్లలో ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. మలయాళం యాక్షన్ థ్రిల్లర్ మూవీ ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. మలయాళం తోపాటు తెలుగు, తమిళం, కన్నడ భాషలలో ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ సోనీ లివ్ లో స్ట్రీమింగ్ అవుతుంది. హిందీ వెర్షన్ కు సంబంధించి ఎలాంటి అప్డేట్ లేదు.

ఈ సినిమా శుక్రవారం (ఫిబ్రవరి 14) నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్ సోనీ లివ్ లో స్ట్రీమింగ్ కానున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. అయితే గురువారం అర్ధరాత్రి నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కావాల్సి ఉంది. కానీ ఆకస్మాత్తుగా ఈరోజు మధ్యాహ్నం నుంచి మార్కో స్ట్రీమింగ్ అవుతుంది.

# భార్య వేధింపులకు సింగర్ ఆత్మహత్య..



భార్య వేధింపులు తాళలేక ప్రముఖ ర్యాపర్, సింగర్ అభినవ్ సింగ్ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఒడిశాకు చెందిన ర్యాపర్ అభినవ్ సింగ్ (32) బెంగుళూరులోని తన నివాసంలో సూసైడ్ చేసుకున్నాు. భార్య వేధింపులు తాళలేక విషం తాగి చనిపోయాడని అతడి కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. తన కుమారుడి చావుకు కోడలు సహా ఆమె కుటుంబసభ్యులే కారణమంటూ సింగర్ తండ్రి బిజయ్ నందా సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అలాగే శవపరీక్ష కోసం అభివన్ సింగ్ మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు పోలీసులు. సమాచారం ప్రకారం అభినవ్ తన భార్యతో చాలా నెలలుగా గొడవ పడుతున్నాడు. అభినవ్ సింగ్ ర్యాపర్ మాత్రమే కాకుండా వ్యాపారవేత్త కూడా. ఇటీవలే కొద్ది రోజుల క్రితం పని నిమిత్తం బెంగుళూరుకు చేరుకున్న అతడు.. అక్కడే నివసిస్తున్నాడు. ప్రస్తుతం అభినవ్ ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నట్లు సమాచారం. తన భార్య కారణంగా కొన్ని నెలలుగా తీవ్ర మానసిక వేధనకు గురవుతున్నాడు. అలాగే చాలా కాలంగా డిప్రెషన్‌తో బాధపడుతున్నాడని అతడి కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. అయితే అభినవ్ సింగ్ భార్య వేధింపుల కారణంగా ప్రాణాలు తీసుకున్నాడా ? మరే ఇతర కారణాలేమైనా ఉన్నాయా ? అన్నది తెలియాల్సి ఉంది. కాగా అభినవ్ ఒడియా ర్యాప్ పాటలతో చాలా ఫేమస్ అయ్యాడు. కథక్ ఆంథెమ్ పాటతో మరింత పాపులర్ అయ్యాడు. అలాగే అర్బన్ లోఫర్ అనే మొదటి హిప్ హాప్ లేబుల్ ను స్థాపించాడు.



# ముంబై వీధుల్లో సమంత హల్ చల్..


ఎప్పుడూ లేటెస్ట్ మోడల్ కారుల్లో ట్రావెల్ చేస్తే ఏం బావుంటుంది. అప్పుడప్పుడూ కామన్ మేన్‌లా థింక్ చేయాలి. కామన్ మేన్ లాగా ట్రావెల్ చేయాలి. అప్పుడే కదా సరదా.. ఇంతకీ మీరేమంటారూ.. అంతేనా.. సామ్ మాత్రం అంతే అంతే అంతే... అని చాలా స్ట్రాంగ్‌గా చెప్పేస్తున్నారు. ముంబై వీధుల్లో తిరుగుతున్నారు సామ్. అది కూడా హాయిగా ఆటోలో. మాస్క్ పెట్టుకుని ట్రావెల్ చేస్తున్నా సామ్ వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇది కదా సింప్లిసిటీ అంటే అని కొందరు పొగుడుతుంటే, మరికొందరు మాత్రం.. మీలో ఉన్న పసి మనసు మాకు అర్థమవుతోందని చెబుతున్నారు. ఆటోలో వెళ్తూ.. వెళ్తూ.. రకుల్ ప్రీత్‌సింగ్ మూవీని ప్రమోట్ చేసేశారు సామ్. మేరే హజ్బెండ్ కీ బీవీ అంటూ రకుల్ నటించిన మూవీ ఈ నెల్లోనే రిలీజ్‌కి ఉంది. ఈ సినిమాలోని పాటను, రకుల్‌ని తన పోస్టులో ట్యాగ్ చేశారు సామ్. సామ్ జోష్‌ని చూస్తే, ఇప్పుడప్పుడే హైదరాబాద్ వైపు చూడరేమో అనిపిస్తోంది. ఆల్రెడీ ఫ్యామిలీమేన్3ని కంప్లీట్ చేసేశారు ఈ లేడీ. ప్రస్తుతం ఆదిత్యరాయ్ కపూర్‌తో రక్త బ్రహ్మాండ్‌లో నటిస్తున్నారు. ఫ్యామిలీమేన్2 లో సామ్ యాక్షన్ చూసిన వారు, ఒన్ మోర్ టైమ్ విట్‌నెస్ చేయడానికి మేం రెడీ అంటున్నారు. అన్నట్టు సిటాడెల్ నెక్స్ట్ పార్టును సిల్వర్ స్క్రీన్ మీదకు తీసుకు వచ్చే ప్రయత్నాలు కూడా గట్టిగానే జరుగుతున్నాయి.



# క్రేజీ ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తున్న బ్యూటీ..

తెలుగులో మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకున్న ఈ బ్యూటీ కంటెంట్ ప్రాధాన్యత చిత్రాల్లో నటిస్తుంది. అలాగే సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రుహానీ శర్మ ఒక్క ఫోటో పెట్టిందంటే చాలు నెట్టింట లైక్స్ వర్షంలా కురుస్తుంటాయి. మోడ్రన్ డ్రెస్ అయినా.. సంప్రదాయ లుక్ అయినా సరే అభిమానులను కట్టిపడేయం ఈ బ్యూటీకే సాధ్యం అన్నట్లుగా ఉంటుంది. చిలసౌ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది హీరోయిన్ రుహానీ శర్మ. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది ఈ సిమ్లా సుందరి. ఆ తర్వాత తెలుగులో అందం, అభినయంతో నటనకు ఆస్కారమున్న చిత్రాల్లో నటించింది.

తెలుగులో మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకున్న ఈ బ్యూటీ కంటెంట్ ప్రాధాన్యత చిత్రాల్లో నటిస్తుంది. అలాగే సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రుహానీ శర్మ ఒక్క ఫోటో పెట్టిందంటే చాలు నెట్టింట లైక్స్ వర్షంలా కురుస్తుంటాయి.




# కింగ్‌డమ్ టీజర్ కేక అంటున్న రౌడీ ఫ్యాన్స్

రౌడీ హీరో ఫ్యాన్స్ ఎదురుచూసిన క్షణాలు రానే వచ్చాయి. సామ్రాజ్యమా? కింగ్‌డమా? అంటూ సాగిన కన్‌ఫ్యూజన్‌కి ఫుల్‌స్టాప్ పడింది. జస్ట్ టైటిల్ అనౌన్స్ చేసి కామ్‌గా ఉండలేదు క్రియేటర్స్.. టేస్ట్ చూడండి అంటూ టీజర్ కూడా రిలీజ్ చేశారు. తెలుగులో ఎన్టీఆర్, తమిళ్‌లో సూర్య, హిందీలో రణ్‌బీర్ కపూర్ వాయిస్‌లో టీజర్ ఎలా ఉంది? కమాన్ చూసేద్దాం పదండి...

విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి కాంబోలో తెరకెక్కే సినిమాకు కింగ్‌డమ్ అని టైటిల్ అనౌన్స్ చేశారు మేకర్స్. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న సినిమా కింగ్‌డమ్. అలసట లేని భీకర యుద్ధం... అలలుగా పారే ఏరుల రక్తం.. అంటూ మొదలైన టీజర్ గూస్‌బంప్స్ తెప్పిస్తోందంటున్నారు మూవీ లవర్స్. ప్రతి షాట్‌లోనూ ఏదో వెతుక్కునే ప్రయత్నం చేస్తున్నారు అభిమానులు.

తారక్ గొంతులో వినిపించే డైలాగులు, స్క్రీన్ మీద ఉత్కంఠభరితంగా కనిపించే విజువల్స్.. చూపరులను కట్టిపడేస్తున్నాయి. ఈ అలజడి ఎవరి కోసం? ఇంత భీభత్సం ఎవరికోసం? అసలీ వినాశనం ఎవరి కోసం.. అంటూ టీజర్‌లో వినిపించిన మాటలకు, కనిపించిన దృశ్యాలకు ఆన్సర్ తెలియాలంటే మే 30 వరకు ఆగాల్సిందే.

ఆ రోజు థియటర్లలో అన్నిటికీ సమాధానం వెతుక్కోవచ్చని ఖుషీ అవుతున్నారు ఫ్యాన్స్. రణభూమిని చీల్చుకుంటూ పుట్టే కొత్త రాజుగా విజయ్ దేవరకొండ ఎలా మెప్పించబోతున్నారు?... అసలా డౌట్స్ ఎందుకు? ఏమైనా చేస్తా సార్.. అవసరమైతే మొత్తం తగలబెట్టేస్తా సార్ అని ఇంటెన్స్ యాక్టింగ్‌తో మా హీరో హింట్ ఇచ్చేశారుగా అని పండగ చేసుకుంటోంది రౌడీ ఆర్మీ.

ఆ రోజు థియటర్లలో అన్నిటికీ సమాధానం వెతుక్కోవచ్చని ఖుషీ అవుతున్నారు ఫ్యాన్స్. రణభూమిని చీల్చుకుంటూ పుట్టే కొత్త రాజుగా విజయ్ దేవరకొండ ఎలా మెప్పించబోతున్నారు?... అసలా డౌట్స్ ఎందుకు? ఏమైనా చేస్తా సార్.. అవసరమైతే మొత్తం తగలబెట్టేస్తా సార్ అని ఇంటెన్స్ యాక్టింగ్‌తో మా హీరో హింట్ ఇచ్చేశారుగా అని పండగ చేసుకుంటోంది రౌడీ ఆర్మీ.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com